## సిరి ఫిర్యాదుల విభాగం

సమస్య మీది... పరిష్కార మార్గం మాది

ఏ ప్రభుత్వ శాఖలోనైనా అవినీతి ఉన్నా లేదా మీరు ఏ శాఖ నుండి అయిన ఇబ్బందికి గురి అవుతున్నా మీ దృష్టిలో ఏదైనా సమస్య ఉంటే సిరి పత్రికకు తెలపండి. మీ దగ్గర ఉన్న సమాచారాన్ని సిరి న్యూస్ కు సమాచారం అందించండి. మీ సమాచారాన్ని

**96978 89922, 77023 44303**

నంబరుకు వాట్సప్ చేయండి. సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచబడుతుంది.




తెలుగు డిజిటల్ దినపత్రిక

# సిరి

...People Voice | www.siridaily.com

శుక్రవారం, ఆగష్టు 01, 2025 | సంపుటి-1 సంచిక-232 పేజీలు- 10

The Largest Readers Local Digital Daily

- కలెక్టర్ చొరవపై సీఎం ప్రశంసలు
- ఎక్స్ వేదికగా సీఎంఓ నుంచి పోస్టు విడుదల
- హత్నూర కేజీబీవీ విద్యార్థులపై చూపిన చొరవకు అభినందనలు
- బాధ్యతలు చేపట్టినప్పటి నుండి పాలనపై పట్టు

Telangana CMO @TelanganaCMO · Jul 29
హత్నూర కేజీబీవీ పాఠశాల సందర్శించి విద్యార్థులతో కలిసిమెలిసి ఉంటూ పరిస్థితులను ప్రత్యేకంగా పర్యవేక్షించిన సంగారెడ్డి కలెక్టర్ పి. ప్రావీణ్య గారికి ముఖ్యమంత్రి శ్రీ @revanth_anumula గారు అభినందనలు తెలియజేశారు.

Collector Sangareddy @Collector_SRD · Jul 29
హత్నూర కేజీబీవీ పాఠశాలలో
సిఎస్ఆర్ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు మరియు విద్యార్థులతో కలిసి భోజనం చేసి అక్కడే నిద్ర చేశారు. @TelanganaCMO @TelanganaCS @IPRTelangana






# సీఎం మెచ్చిన కలెక్టర్ ప్రావీణ్య!

## కలెక్టర్ పాలనపై సిరి కథనం నిజమైంది

సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్యకు రాష్ట్ర ముఖ్యమంత్రి నుండి ప్రశంసలు అందాయి. బాధ్యతలు చేపట్టినప్పటి నుండి కలెక్టర్ జిల్లా పాలనపై పట్టు సాధిస్తూ వస్తున్నారు. జూన్ 13న జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ప్రావీణ్యకు 17 రోజుల్లోనే పాశమైలారం సిగాచి కంపెనీలో జరిగిన భారీ పేలుడులో 54 మంది కార్మికులు మృత్యువాత పడిన ఘటన ఆమెకు ఒక సవాల్‌గా నిలిచింది. అనుకోని ఈ ఘటన దేశ వ్యాప్తంగా సంచలనం రేకెత్తించగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ అటు అధికార యంత్రాంగాన్ని, ఇటు బాధిత కుటుంబాలను ఏకతాటిపై సమన్వయం చేస్తూ విధులు నిర్వర్తించారు. ఇదే విషయాన్ని సిరి దినపత్రిక గతనెల 6వ తేదీన ★ కలెక్టర్‌కు సవాల్‌గా సిగాచి... విపత్తును ఎదురించిన కలెక్టర్ ప్రావీణ్య..★ అనే శీర్షికన ప్రచురించింది. ఈ ఘటనలో ఆమె చూపిన చొరవ అటు పాలకులు, ఉన్నతాధికారుల ప్రశంసలు పొందారు.

3

(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)



# రక్త నమూనాల సేకరణ పునరుద్ధరణ!

## డీఎంహెచ్‌వో డాక్టర్ శ్రీరాం




- బైక్ నడిపేవారి అగ్రిమెంట్లు రద్దు చేస్తాం
- ఐదు పీహెచ్‌సీల నుండి నమూనాల సేకరణ

మెదక్ జిల్లాలోని పీహెచ్‌సీలలో రోగుల నుండి రక్త పరీక్ష నమూనాల సేకరణను తిరిగి పునరుద్ధరించినట్లు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శ్రీరాం వెల్లడించారు. గురువారం సిరి దినపత్రికలో ★ పీహెచ్‌సీలలో రక్త నమూనాల సేకరణ బంద్★ అనే శీర్షికన ప్రచురించిన సిరి కథనానికి డీఎంహెచ్‌వో స్పందించారు. గత వారం రోజులుగా పీహెచ్‌సీలలో నమూనాలు సేకరించే వ్యక్తి అందుబాటులో లేకపోవడంతో రోగులకు పరీక్షలు నిలిపివేసిన విషయాన్ని విచారించారు. అయితే ల్యాబ్ టెక్నీషియన్లు నమూనాలు సేకరిస్తున్నారని తెలిపారు. నమూనాలను తరలించే వ్యక్తికి రోడ్డు ప్రమాదం జరగడంతో ఈ ఇబ్బంది ఏర్పడిన విషయం తెలిసిందే. కాగా అతను కారుకు బదులు బైక్ నడుపుతున్నందున అతని అగ్రిమెంట్‌ను రద్దు చేసినట్లు తెలిపారు. త్వరలో వేరే వ్యక్తితో అగ్రిమెంట్ చేయనున్నట్లు చెప్పారు. పాపన్నపేట, టేక్మాల్ రూటులోని పీహెచ్‌సీలలో రోగులు ఎవరూ ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదని చెప్పారు. కాగా ఏజెన్సీలకు గత ఏడు నెలలుగా బిల్లులు రావడం లేదని తెలిపారు.

-మెదక్ ప్రతినిధి, (సిరిన్యూస్)

సిరి




# పీహెచ్‌సీని అందుబాటులోకి తెస్తాం

- సిరి కథనానికి స్పందించిన అధికారులు
- అసంపూర్తి పనుల వివరాలు సేకరిస్తాం
- కలెక్టర్ కి నివేదిక అందిస్తాం
- పనులు పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకుంటాం
- సంగారెడ్డి జిల్లా వైద్యాధికారి డాక్టర్ నాగలక్ష్మి

3

# అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే చర్యలు

- ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు వేగవంతం చేయాలి
- ప్రజారోగ్యంపై శ్రద్ధ పెట్టాలి
- గడి పెద్దాపూర్ ప్రాథమిక ఆరోగ్య తనిఖీ
- మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్

4

# మెనూ ప్రకారం భోజనం అందించాలి

- మధ్యాహ్న భోజనంలో నాణ్యత తగ్గితే చర్యలు
- నాణ్యతలేని మధ్యాహ్నభోజనం
- ఆగ్రహం వ్యక్తం చేసిన సిద్దిపేట కలెక్టర్ హైమావతి

5